వీధినాటకాలు ప్రత్యేకం. కువ్వం నంప్రదాయం వీధినాటకాలు ప్రతి సంవత్సరం మహాభారతాన్ని 18 పర్వాలు 18 రోజులు ప్రదర్శిస్తారు.

ప్రార్థనాగీతం
శ్రీ గణేశశివుని కుమార
శ్రీ తజన వినుతానమోనమో
గౌరీ నందన గజానానా
గిరిజానందన నిరంజనా ॥శ్రీ॥
నవరస చరితం
నయనానందకరము
వివిధ వేషాత్మకము
విఖ్యాత విధి విరానము
సాధనమ్ముల్లకు సన్నిదానము
మాధవుని స్తో త్ర ప్రధానము
మనుజులకు ముక్తి
ప్రదాయము ॥శ్రీ॥

చెంచునాటకం అనంతపురం జిల్లాలో ప్రదర్శిస్తారు. చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి, నరసింహస్వామి కథలుంటాయి. చెంచునాటకంలో వినాయకుని ప్రార్థన.

పాలనాసే యకే పార్వతీజనసుత
నాలయం శ్రితిజన పాలగనేశా ॥పా॥
యీ పాట్లను మా ఆపద బాపవే
కాపాడవే శ్రీ గోపికా వినూతా ॥పా॥
శంకర తనయా పాంశంకు జపాలనా
వంకలు లేకను వరము
లొసగుమా ॥పా॥
ధరణిలో సుబ్రాంపీట స్థిరముగా నిలసిన
వివరము ఆపద మాపుమా ॥పా॥

తెలంగాణా ప్రాంతములోని కళారూపం ఒగ్గుకథ.

ఒగ్గును ఉపయోగించి చెప్పేకథ ఒగ్గుకథ, "ఒగ్గోళ్ళు" అంటారు. కురుమలలో ఒకతెగ. వీరు మల్లన్న కథ, బీరన్న కథలు చెబుతారు. మల్లన్న పండగ నాడు, శివరాత్రి నాడు కథలు ఈ నాటికి చెబుతున్నారు.

"ఒగ్గు" అంటే శివుని చేతిలోని "ఢమరుకం". ఒగ్గుకథలో డోలు,శూలం ఉంటాయి. ఆ విఘ్నేశ్వరుణ్ణి ఇలా వేడుకొని ఆ తర్వాత కథ చెబుతారు.

ఆదిగనాదిపతి వానందమూర్తి
ఆదిగనాదిపతి వనరైన మూలాశక్తి
మంచు పూజలు నీవేకదా
మూలకిన్నెరలు మ్రోగంగా
యెలుక వాహన మెక్కితివయ్యా
యెల్లలోకము తేలితివయ్యా
తొండము తోటి నీల్లు తెచ్చి
తోరంపు బొజ్జాయి కడిగి
తండ్రి చేత పూజలు గొన్న
స్వామి గనపతి నీకు మొక్కెద ॥ఆది॥
బొల్లినంది మెక్కినావు
బొడ్డు గంటలు కట్టినావు
కాశిలోన పూజలు గొన్న
సామి గనపతి నీకు మొక్కెద
బాధ్రపద శుద్ధ చవితి
శక్తి మీర గొలుతు మిమ్ము
నగర వాసులైన నీకు
నమ్మి మొక్కులిడుతూరయ్యా
వాడవాడనా పూజలు చేతురు
భక్తి మీర గొలుతురయ్యా
దిమికిట దిమికిట తాళమేయగ
భక్తులెల్లరూ నీ పూజలు చేతురు

ఈ విదంగా జానపదులు అన్ని కళారూపాల్లోనూ భక్తితో ఆ వినాయకుణ్ణి వేడుకొంటూ ఆడి పాడుతారు. ఈ పాటలన్నీ కళాకారులు పాడే సమయంలో వింటే వీటి ప్రత్యేకత తెలున్తుంది. అంతేకాక పాటలోని లయ, రాగ తాళ భేదాలు తెలుస్తాయి. గేయాలన్నీ వినసొంపుగా ఉంటాయి. ఇలాంటి గేయాలు ఎన్నో కాల గర్భంలో కలసిపోతున్నాయి. వాటిని సేకరించాలనే తపన ఏ పాఠకునికి మనసులో కలిగిన ఈ వ్యాసోద్ధేశాలు సఫలమైనట్టే భావిస్తాను.

జై గణేశ మహారాజ్‌కు - జై
జై గణేశ మహారాజ్‌కు - జై

భావతరంగిణి
ప్రథమ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...

బి.కృష్ణ
ప్రొ॥ బి.కె. నాయుడు సన్స్
రెడీమేడ్ గార్మెంట్స్,
అనకాపల్లి

ఆర్టిస్ట్ రాంప్రసాద్
శ్రీవాలపూజా బాల
హనుమాన్ మన్దిరమ్
మచిలీపట్నం

కోకా విమల కుమారి
కవయిత్రి
రచయిత్రి
విజయవాడ

గుడిశేవ సత్యనారాయణ
కళాభిమాని
భాస్కరపురం
మచిలీపట్నం

కనువిందు చేసే
కళాత్మకమైన ఫోటోలు...
మహేష్
స్టూడియో
అలోహవెనుక, 3వ లైను
ఇంగ్లీషుపాలెం, మచిలీపట్నం - 1
ఫోన్ : 27702

అందమైన ఫోటోలు... సకాలంలో అందుకోండి
హరి స్టూడియో
రామానాయుడు పేట సెంటర్, మచిలీపట్నం,ఫోన్ : 27677